www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 31 డిసెంబర్ 2022



బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలి : డిఇఒ

రాయచోటి: జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన ధ్యేయంగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వై.రాఘవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో మహిళా శిశు సంక్షేమశాఖ, పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారించడంలో భాగంగా ప్రతి కుటుంబమూ ప్రభుత్వ పథకాలు పొందేలా, పిల్లలందరూ చదువుకునేలా ప్రభుత్వం అమ్మఒడి కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. అనంతరం పోర్డ్ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ ఇలాంటి కన్వర్జెన్స్ సమావేశాలు జిల్లా స్థాయిలో తప్పనిసరిగా ప్రతి నెల నిర్వహించి బాల్య వివాహాల నిర్మూలనపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిడిపిఒ శశికళ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన కోసం తమ పరిధిలో ఎప్పుడు జాగ్రత్త వహిస్తూ మహిళలు, బాలికలలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక అధికారి మదనపల్లి, వాల్మీకిపురం సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛంద సేవా సంస్థల డైరెక్టర్లు పోర్డ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణం : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

గడువులోగా పేదల ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా జరగాలని కలెక్టర్ గిరీష ఎంపి డిఒలు, హౌసింగ్ ఇంజినీర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కింద జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఒలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. ప్రతి పేద వారి ఇంటి కల నెరవేరేలా అధికా రులు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. జిల్లాలో 77,161 ఇళ్లు మంజూరయ్యాయిన్నారు. బిబిఎల్ 22,798, బిఎల్ 21,048, ఆర్ఎల్ 7084, ఆర్ సి 8132, పూర్తయినవి 8736, మిగిలినవి వివిధ దశలలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయిని, ఇంకను ప్రారంభం కానీ వాటన్నిటినీ బిబిఎల్ స్థాయికి తీసుకు రావాలని సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. కొత్తగా మంజూరైన ఇళ్లకు సంబంధించి వచ్చేవారం కల్లా రిజిస్ట్రేషన్, జియో ట్యాగింగ్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలన్నారు. ఇల్ల నిర్మాణాలకు సంబం ధించి రూ.35 వేల రుణం ఇప్పించాలని డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణను ఆదేశించారు. పొదుపు సంఘం మహిళా సభ్యులు కాకపోయినా, పొదుపు సంఘంలో చేర్పించి వారికి రుణం ఇప్పించాలన్నారు. ఇంకా 3 వేల మందికి ఇవ్వాల్సిన లోన్ వచ్చే వారంలోగా ఇప్పించాలన్నారు. పిఎంఎవై గ్రామీణలో బాగా చేశారని హౌసింగ్ అధికారులను కలెక్టర్ అభినందించారు. స్టేజ్ కన్వెన్షన్‌లో ఓవరల్ 15 శాతం లక్ష్యం జరిగిందన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

అనుకున్న స్థాయిలో లక్ష్యం సాధించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్‌సి నుంచి కంప్లీషన్ స్టేజ్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పీలేరు నియోజకవర్గం ఆర్‌సి నుంచి కంప్లీషన్ స్టేజ్‌లో చాలా వెనకబడిందన్నారు. పురోగతి కనిపిం చకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లను టార్గెట్ ఇచ్చి ఇల్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. బిలో బేస్మెంట్ లెవెల్లో ఉన్న ఇళ్లన్నీ పునాది స్థాయికి, పునాది స్థాయిలో ఉన్న ఇళ్లనీ రూఫ్ లెవెల్‌కు తీసుకురా వాలన్నారు. సచివాలయం వారీగా రివ్యూ చేయాలని మండల అభివృద్ధి అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య, డిఆర్ డిఎ పీడీ సత్యనారాయణ, ఎంపిడిఒలు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, పాల్గొన్నారు.

భూ కబ్జాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న భూ ఆక్రమణలను నిగ్గు తేల్చాలని, అందుకోసం జిల్లా జడ్జి పర్యవేక్షణలో జాయింట్ కలెక్టర్, ఎస్‌పి సం యుక్తంగా విచారణ చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి భూ కబ్జాలు ఎక్కువుగా జరుగుతున్నాయని తెలిపారు. భూ కబ్జాదారులుకు అధికారులు కూడా వత్తాను పలుకు తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన భూములు, 1బిలో పేర్లు మారిపోవడం, ప్రభుత్వ భూములు సైతం రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం భూ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, అనంతరం కలెక్టర్ గిరీషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాసాపేట రెవెన్యూ గ్రామం 971/1లో 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఇతర ప్రాంతాల్లో రిజిస్టర్ చేశారని తెలిపారు. చెన్నముక్కపల్లి గ్రామం సర్వే నంబరు 102లో 60 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని స్థానికేతరులైన ప్రైవేటు వ్యక్తుల పేర్లు 1బిలో చేర్చారని, మాసాపేట రెవెన్యూ గ్రామం 1201 సర్వే నెంబరులో 5 ఎకరాల లక్కెం రెడ్డెయ్య, లక్కెం వెంకట రమణల పేర్లతో ఉన్న భూములను 1బిలో పేరు మార్పులు చేసి అన్యాక్రాంతం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాపురం మండలం చిట్లూరు మాదిగపల్లి శ్మశాన భూమి స్థానికేతరుడైన వారికి 1బిలో చేర్చారని, సంబేపల్లి మండలం దుద్యాల గ్రామ 1179, 1138, 2805, 2897, 2917, 2919 మొదలైన సర్వే నెంబర్లలలో మూడు తరాలుగా అనుభవంలో ఉన్న దళితుల భూములకు పట్టాలివ్వకపోగా కబ్జాలు చేయడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మదనపల్లి మండలంలోని వలసపల్లి రెవెన్యూ గ్రామం 711/1లో పేదల కిచ్చిన పట్టా రద్దు చేసి 4.13 సెంట్లను ఇతరులకు కట్టబట్టేందుకు రంగం సిద్ధమైందన్నారు. మదనపల్లి పట్టణం కమ్మపల్లి రెవెన్యూ గ్రామం 236/5లోని రూ.8 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గ్రామకంతం భూమిగా మార్చి అమ్మేస్తున్నారని వివరించారు. సంబేపల్లి మండలం రౌతుకుంట గ్రామం 382/ఎలో ఉన్న 36 సెంట్ల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ భూములని బోర్డులు పెట్టినా లెక్కచేయకుండా కబ్జా చేస్తున్నారని



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి మండలంలో దొంగ డాక్యుమెంట్లతో ప్రభుత్వ భూములను కాజేయడం, దళితుల భూములను ఆక్రమించడం, దాడులు చేయడం ఎక్కువుగా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాయ చోటి మండలంలో అక్రమ రిజిస్ట్రేషన్లపై కేసులు నమోదు చేసినా, కబ్జాదారులు, నిందితులకు ఉన్న పలుకుబడితో కేసు నీరు గార్చే అవకాశం ఉందని అనుమానం వ్యక్తంచేశారు. ఇప్పటికే జిల్లాలో అనేక ప్రాంతాల్లో నమోదైన కేసుల పురోగతి లేదు కాబట్టి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని జిల్లాలో జరుగుతున్న భూ కబ్జాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రభుత్వ భూములకు, దళితుల భూములకు రక్షణ కల్పించాలని కోరారు. భూ కబ్జాలపైన సమగ్ర విచారణ జరగాల్సి ఉందన్నారు. జనవరి 6న జిల్లాలో ఉన్న భూ బాధితులను సమీకరించి జిల్లా సదస్సు జరుగుతున్నామని, ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని వివరించారు. వెంటనే విచారణ కమిటీ వేసి, భూ బాధితులకు న్యాయం చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, కె.నాగబసిరెడ్డి, డి.సి.వెంకటయ్య, ఎస్.రామచంద్ర, ఓబులేసు, చిన్నప్ప పాల్గొన్నారు.

‘ఆశా’లను ఒత్తిడికి గురిచేయడం తగదు : ‘సిటు’



డిఎంహెచ్‌ఒకు వినతిపత్రం సమర్పిస్తున్న ఆశాలు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

నెలకు ఐదు ఎఎన్‌సిలు నమోదు చేయాలని లక్ష్యం నిర్ణయించి వారిని ఒత్తిడికి గురిచేయడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డైట్ కేంద్రంలో జిల్లా వ్యాప్త ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా వైద్యాధికారి కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పిహెచ్‌సిలో అధికారులు ఆశా కార్యకర్తలకు సంబంధం లేని పనులు చేయడంతోపాటు నెలకు ఐదు నుంచి ఎనిమిది నుంచి ఎఎన్‌సిలు చేయకపోతే ఉద్యోగుం మానుకోవాలని బెదిరిం పులకు గురిచేయడం సరైందని కాదని పేర్కొన్నారు. వెయ్యి మంది జనాభాకు ఒక ఆశాకార్యకర్తను కేటాయించాల్సి ఉండగా రెండు వేల నుంచి ఐదు వేల జనాభాకు ఒకరిని నియమించి పనిభారం మోపుతున్నారని, పైగా వేతనం తక్కువ ఇస్తున్నారని తెలిపారు. టిబి రోగుల నుండి గల్ల నమూన సేకరణ సమ యంలో మాస్కులు, గ్లౌజ్‌లు ఇవ్వాలన్నారు. నాణ్యమైన సెల్‌ఫోన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రుల ప్రసవం సమ యంలో ఆశాకార్యకర్తతో పాటు నర్సు లేదా ఎఎన్ఎంలను పంపాలన్నారు. స్పం దించిన డిఎంహెచ్‌ఒ ఆశాలకు ఇబ్బందులు లేకుండా వారికి సంబంధం లేని పనులను చేయించబోమని ఒక సర్క్యులర్‌ను అన్ని పిహెచ్‌సి లకు పంపుతానని భరోసా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షులు ఎం.జయమ్మ, ప్రధాన కార్యదర్శి మెహరున్నీసా, కోశాధికారి ముంతాజ్, రెడ్డమ్మ, మహబూబ్‌జాన్, హాజీరా భాను, రమాదేవి, వసంతమ్మ, జహరాబి, కవిత పాల్గొన్నారు.

అందరికీ విద్య, ఉపాధి కోసం ఉద్యమిద్దాం : ఎస్ఎఫ్ఐ



రాజంపేట : నినాదాలు చేస్తున్న ఎస్ఎస్ఐ నాయకులు

ప్రజాశక్తి–రాజంపేట అర్బన్

అందరికీ విద్య, ఉపాధి సాధనకై ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల ఎదుట జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ప్రభుత్వమే ఉచిత విద్య అందించాలని తెలిపారు. చదువుకున్న ప్రతి ఒకరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్‌తో నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. విద్య ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని ఇపేర్కొన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు రజాక్, వెంకటేష్, నాయకులు కార్తీక్, మనోహర్, లోకేష్, అమర్, నవీన్, బాలాజీ, అఖిల్, శ్రీనివాసులు, రోహిత్, విద్యార్థులు పాల్గొన్నారు. **రాయచోటి టౌన్:** మతోన్మాద విద్య విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ఎస్ఎఫ్ఐ సహ అధ్యక్షులు నరేష్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానంతో విద్యారంగంలో మతోన్మాద విధానాలు పెంచి పోషించడం సరైందని కాదని చెప్పారు. విద్య కాషాయ కరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేలా చర్యలు తీసుకుంటోందని వాపోయారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ కుమార్, శివకుమార్, సాయి కుమార్, దుర్గ ప్రసాద్, మధుసూదన్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

రాయచోటి టౌన్ : నియోజక వర్గంలో మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలుతీసుకుంటున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎపిఎస్‌డిసిఎల్ ఇఇ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి నియోజకవర్గంలో చేపడుతున్న విద్యుత్ అభివృద్ధి పనులుపై చర్చించారు. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాట్లపై ఆరాతీశారు. గాలివీడు మండలంలోని చీమలచెరువుపల్లె, అరవీడు, గొల్లపల్లె, గుండ్లచెరువు, సంబేపల్లె మండలంలో రౌతుకుంట, నారాయణరెడ్డిపల్లె, లక్కిరెడ్డిపల్లె మండలంలో దప్పేపల్లె, కుమ్మరపల్లె, రాయచోటి టౌన్1, రాయచోటి రూరల్ మండలంలో యండపల్లె, గునికుంట్ల రింగ్ రోడ్‌లలో నూతన సబ్ స్టేషన్ల ఏర్పాట్లుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. ఇందులో అధికంగా అవసరం ఉన్న చోట ప్రాధాన్యతా క్రమంలో సబ్ స్టేషన్లను ఏర్పాట్లు చేయాలని, అందుకు అవసరమైన భూ సేకరణను తహశీల్దార్లు వేగవంతం చేయాలని శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మూడన్నరేళ్ల పాలనలో నియోజక వర్గ పరిధిలో 5025 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను రైతులకు అందజేశామని ఇఇ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, ఏడి చిన్నస్వామి నాయక్, ఎఇ కృష్ణయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు చలికోట్లు పంపిణీ చేస్తున్న ఆర్‌డిఒ మురళి

పేద పిల్లలకు చలికోట్లు పంపిణీ

ప్రజాశక్తి–మదనపల్లె అర్బన్

ధాత్రీ ఫౌండేషన్, సిర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్లస్టర్–6 మదనపల్లి, అక్షర యజ్ఞం సెంటర్‌లో ఉన్న 200 మంది పేద పిల్లలకు చలికోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్‌డిఒ మురళి ముఖ్య అతిథిగా విచ్చేసి పిల్లలందురూ చక్కగా చదువుకొని మంచి మార్కులతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చదువుతో పాటుగా ఆట పాటలతో కూడా ముందు ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అక్షరయజ్ఞం సెంటర్స్‌ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ధాత్రి ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ స్వాతికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి మాట్లాడుతూ సాయంత్రం పూట ప్రతి రోజూ రెండు గంటలు పాటు ఆడుతూ పడుతూ పిల్లలు చదువు కొంటున్నారని, ప్రస్తుతం 12 సెంటర్స్ కలవని, ఎవరైనా దాతలు ముందుకు వస్తే మదనపల్లి, పరిసర ప్రాంతాలలో మరికొన్ని సెంటర్స్‌ని ఏర్పాటు చేసి పేద పిల్లలకి మంచి విద్యను అందిచ వచ్చానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అక్షరయజ్ఞం సెంటర్స్ టీచర్స్, రాజ రాజేశ్వరిగుడి పతంజలి స్వామి, క్లస్టర్ కో–ఆర్డినేటర్ రమణ పాల్గొన్నారు.

నేడు నగిరిమడుగుకు ఎమ్మెల్యే రాక

ప్రజాశక్తి–వాల్మీకిపురం

శనివారం ఉదయం 9:00గంటల నుంచి మండలంలోని నగిరిమడుగు పంచాయతీ షికారిపాళ్యం, పాతకోటపల్లి, ముష్టూరువాండ్లపల్లి, కొత్తపల్లి, చిన్ననారాయణపల్లి, బురుజుగడ్డ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో షబ్బీర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరై ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని, పరిష్కార సమస్యలను అక్కడిక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

నిందితులను కేసు నుంచి తప్పించారు

ప్రజాశక్తి–మదనపల్లె అర్బన్

ఈ నెల 26 రాత్రి జరిగిన రమేష్ హత్య కేసులో అసలైన నిందితులను కేసు నుంచి తప్పించారని, కేసును నీరుగార్చి పోలీసులు తమకు అన్యాయం చేస్తున్నారని, అలా చేయడం వల్ల తమకు ప్రాణహాని ఉందని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ ఎదుట వారు మీడియాతో మాట్లాడుతూ రమేష్ మృతికి సంబంధించిన ముఖ్యమైన ఆడవారిని తప్పించి నలుగురిని మాత్రమే అరెస్టు చేసి రిమాండుకు తరలించడంపై తమకు పలు సందేహాలు ఉన్నట్లు తెలిపారు. తమ తమ్ముడి మృతి కేసులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

విద్యా పరిరక్షణకు పాటుపడాలి

- యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో డిఇఒ రాఘవరెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం యుటిఎఫ్ పాటుపడాలని డిఇఒ వై.రాఘవరెడ్డి కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం డిఇఒ ఛాంబర్‌లో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఓ వైపు పోరాడుతూనే మరో వైపు విద్యా రంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ పాటుపడుతోందని చెప్పారు. పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ పేపర్లు రూపొందించి అతి తక్కువ ఖర్చుకే అందజేయడం అభినందనీయమన్నారు. యుటిఎఫ్ రూపొందించిన డైరీ ఉపాధ్యాయులతో పాటు, ఉద్యోగ వర్గాలందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. సెలవు నిబంధనలు, సర్వీస్ విషయాలతో పాటు ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు అన్నింటిని డైరీతో పాటు అనుబంధ పుస్తకంగా ఇవ్వటం గొప్ప విషయమన్నారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగ అభివృద్ధికి సంబంధించిన విషయాలు తమ దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, జాబిర్,గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, ట్రెజరర్ అక్రమ్ బాషా,జిల్లా సహాధ్యక్షులు శివా రెడ్డి,హేమలత, జిల్లా సిపిఎస్‌కన్వీనర్ రమణ మూర్తి, మదనపల్లి డివిజన్ కన్వీనరు సుధాకర్, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా, రాజారమేష్, సహాధ్యక్షులు, రెడ్డి బసయ్య, సుండుపల్లె మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకరయ్య, రఫీఖ్‌ఖాన్ పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల్లో వేగం పెంచాలి

- సమీక్షా సమావేశంలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు– నేడు పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి రెండవ విడత మనబడి నాడు– నేడు పనుల పురోగతి పై ఎంఇఒలు, హెచ్ఎంలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, ఫీల్డ్ ఇంజినీర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాడు– నేడు పనులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మంజూరైన అదనపు తరగతి గదుల పనులన్ని పురోగతిలో కనిపించాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. సంబేపల్లిలో రూ.40 లక్షలు, పెనగలూరులో రూ. 35 లక్షలు, గుర్రంకొండలో రూ. 35 లక్షలు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ఇంకా ఖర్చు చేయని పాఠశాలలకు సంబంధించి వచ్చేవారం నాటికి ఖర్చుల వివరాలు అప్‌లోడ్ చేయాలని సూచించారు. పాఠశాలను మధ్యలో మానేసి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని పాఠశాలకు వచ్చేలా చూస్తూ పర్యవేక్షణ చేయాలని ఎంఇఒలను సూచించారు. స్కూల్ టీచర్ రిలీవింగ్, జాయినింగ్ బుధవారం కల్లా ఈ ప్రక్రియ పూర్తి కావాలని డిఇఒను ఆదేశించారు. జూనియర్ కళాశాలలో మనబడి నాడు పనులకు సంబంధించి ఖర్చులను నమోదు చేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఎంఇఒలు, ఇంజినీరింగ్ అధికారులు రోజూ మనబడి నాడు– నేడు పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్, సిఎంఒలు కరుణాకర్, చంద్రశేఖర్ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ‘మేడా’

ప్రజాశక్తి–రాజంపేట అర్బన్

సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిటీ కళ్యాణ మండపంలో మండల స్థాయి గ్రామ, వార్డు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ–వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కరోనా లాంటి విపత్తుల పరిస్థితులలో వాలంటీర్ల సేవలు అదుతేమని కొనియాడారు. కుల, మత, రాజకీయాలకతీతంగా.. అర్హత ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి సాగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారం నుంచి తప్పుకునే సమయానికి రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లు మాత్రమే పంపిణీ అయ్యేవని, ప్రస్తుతం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 64.45 లక్షల పెన్షన్ల పంపిణీ ప్రతినెల 1వ తారీఖున జరుగుతుందన్నారు. ‘గడపగడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమంలో గ్రామాలలో పర్యటించినప్పుడు అక్క చెల్లెమ్మలు చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నారని, జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూడలేక ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా దుష్ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు.

‘గడప గడపకూ’లో వచ్చిన సమస్యలపై దృష్టి


ప్రజాశక్తి - రాయచోటి

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని, పనులను వెంటనే గ్రౌండ్ చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గడపగడపకు మన ప్రభుత్వం పనులు, జల్ జీవన్ మిషన్, శానిటరీ కాంప్లెక్స్ భవన నిర్మాణాల పురోగతి తదిత రాంశాలపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఎఇలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు అన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. బిల్లులు అప్‌లోడింగ్‌పై ఎంపిడిఒలు, పంచాయతీరాజ్ ఎఇలు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. జల్ జీవన్ మిషన్ లక్ష్య సాధనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధమైన తాగునీటి సరఫరా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీటి సరఫరా, డ్రెయినేజీ సిస్టమ్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాల పురోగతిపై చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఇ ప్రసన్నకుమార్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

‘గ్రామాల వారీగా ప్రభుత్వ భూములు గుర్తించాలి’

ప్రజాశక్తి - రాయచోటి

నూతన జిల్లాలో ప్రభుత్వ భూమి ఒక్క సెంటు కూడా అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కలెక్టర్ గిరీష ఆర్‌డిఒలు, తహశీల్దార్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భూ సేకరణ, రీ–సర్వే, ఎస్సీ ఎస్టీ కాలనీలలో శ్మశాన వాటికలకు స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ఎస్‌సి, ఎస్‌టిలు భూపంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు. జిల్లాలో అర్హులైన పేదలకు భూమి ఇచ్చేందుకు 30 మండలాలలో ప్రతి తహశీల్దారూ వంద ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి తమకు రిపోర్ట్ పంపాలని సూచించారు. ఆ భూమిని పేదలకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు గుర్తించిన ప్రభుత్వ భూమి వివరాలు, ఎస్‌సి, ఎస్‌టి అర్హుల జాబితాను వెంటనే తమకు పంపాలని చెప్పారు. వచ్చే వారంలోగా తహశీల్దార్లందరూ ప్రతి మండలంలో గ్రామాల వారీగా, సర్వేనెంబర్ల వారీగా వంద ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి నివేదిక పంపాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రీసర్వే పూర్తయి వివిధ కారణాలవల్ల భూహక్కు పత్రాలు పంపిణీ చేయని గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకొని త్వరితగతిన భూహక్కుపత్రాలు పంపిణీ చేయాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. రీ సర్వే వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందన్నారు. రీసర్వే పనులు పక్కాగా చేయకపోతే రెండవ సారి చేయాల్సి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

వస్తుందని చెప్పారు. సమగ్ర సర్వేవల్ల అన్ని భూ వివాదాలు పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేకు సంబంధించి రైతులందరికీ నోటీసులు జారీ చేసి సర్వే పూర్తయిన తర్వాత రైతులతో తప్పకుండా సంతకాలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సర్వే సిబ్బంది సమన్వయంతో గడువులోగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. జిల్లాలో బరియల్ గ్రౌండ్ లేని ఎస్సీ ఎస్టీ కాలనీలకు వెంటనే శ్మశాన వాటిక స్థలాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్‌డిఒలు రంగస్వామి, కోదండరామిరెడ్డి, మురళి, తహశీల్దార్లు పాల్గొన్నారు.



మోటార్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగార్జున చారి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-వీరబల్లి

పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కరించడమే తమ ధ్యేయమని మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి అన్నారు. శుక్రవారం మట్లి పంచాయతీలోని బత్తిన వాండ్ల పల్లెలో తాగునీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాధ్యమాల్లో వచ్చిన కథనానికి స్పందించి వెంటనే జల జీవన్ మిషన్ పథకం ద్వారా నూతన బోరు వేయించి, మోటార్ బిగించి కులాయికనెక్షన్లు ఇచ్చి శుక్రవారం ప్రారంభించినట్లు తెలిపారు. బత్తినవాండ్లపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు సర్పంచ్ నాగార్జునచారికి పూలమాలవేసి ప్రజలు సత్కరించారు. సర్పంచ్ చేసిన సేవలకు పొరపకు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రభుత్వ నిధులు అరకొర వస్తున్న తన సొంత నిధులను కూడా వ్యయం చేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. అనునిత్యం గ్రామ ప్రజలకు అండ బాటులో ఉంటూ అన్ని పల్లెల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఉత్సాహంగా సర్పంచ్ నాగార్జునచారి అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, ధర్మారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జనిరెడ్డి, సుజాత, వాలంటీర్ పాల్గొన్నారు.

గొల్లపల్లిలో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధిలోని రాచవేటివారిపల్లి పంచాయతీ గొల్లపల్లిలో పోలీస్ పికెట్ కొనసాగుతున్నట్లు శుక్రవారం ఎస్ఐ ఫాతిమా తెలిపారు. ఇటీవల మదనపల్లె పట్టణం బెంగళూరు రోడ్డు సమీపంలోని ఓ మామిడి తోటలో జరిగిన హత్య కేసులో జంగిటి రమేష్ హత్యగావించబడ్డాడు. మృతుడి స్వగ్రామమైన గుండ్ల బురుజు గొల్లపల్లిలో సోమవారం నుంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెట్‌ను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

మత్తు పదార్థాలకు బానిసలు కాకండి

ప్రజాశక్తి-చిన్నమండెం

మండలంలోని దిగువగొట్టివీడు గ్రామపరిధిలో శుక్రవారం మహిళా పోలీసు కార్యదర్శి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగంపై కళాకారులు కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు. సిగరేట్, బీడీ, పొగాకు, తంబాకు, గుట్కా, కొకైన్ వంటి మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కుటుంబ జీవనం దుర్భరంగా మారుతుందని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటే ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించగలుగుతామని ఆమె పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

దేశానికే ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ : 'కొరముట్ల'

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాల అమలులో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వ్యవస్థ వుండాలన్న ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు.జనవరి మాసంలో రూ. 2750 రూపాయలతో కొత్తగా 859 పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటినుండి కొత్తగా 22.31 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పులి సునీల్ కుమార్, మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పిటిసి సభ్యులు రామనాథం, విజయకుమార్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, బికెమని, మూగ వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి :- పుల్లంపేట

పుల్లంపేట పంచాయతీని జిల్లాలో ఆదర్శంగా పంచాయతీగా తీర్చిదిద్దుతామని సర్పంచు ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఉన్న స్మశాన వాటికకు రోడ్డుకిరువైపులా ఉన్న కంప చెట్లను సిబ్బందితో తొలగింప జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పుల్లంపేట పంచాయతీ మోడల్ తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సొంత నిధులైనా వెచ్చించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.

ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

ప్రజాశక్తి -కలకడ

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ 2023 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహిం చుకోవాలని సూచించారు. అదేవిధంగా శనివారం రాత్రి అల్లర్లు చేయకుండా, మందు బాబులు చిందులు వేయకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని అన్నారు. ప్రజలకు ఆటంకం కలిగించేవిధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

S.O.P. : 6/2022

M. రాజేశ్వరి, M. సాయికిరణ్. ...పిటిషనర్స్
NIL. ...రెస్పాండెంట్స్

NOTICE

పై కనిన పిటిషను నందు మొదటి పిటిషన్‌కు భర్త రెండవ పిటిషన్‌కు తండ్రి అయిన ఎమ్.శ్రీనివాసులు ఏపిఎస్ ఆర్టీసీ మదనపల్లి 1వ డిపో నందు ఎంప్లాయినెంబర్ E.508774 మెకానిక్‌గా ఉద్యోగం చేస్తూ 17.08.2016వ తేదీన గతించినాడు.

పై కనిన దివంగత ఎమ్.శ్రీనివాసులు వారసులైన పిటిషనర్లు వారసత్వ సర్టిఫికేట్ (Succession Certificate) కోరి పై కనిన వారు రాజశ్రీ కోర్టులో పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషనర్ల పరం వారసత్వ సర్టిఫికేట్ జారీ చేయుటకు ఎవ్వరికేని అభ్యంతరములున్న ఎడల 27.01.2023వ తేదీన ఉదయం 10గం॥ 30ని॥లకు ఖుద్దున గానీ ప్లీడరు ద్వారా గానీ పై కనిన కోర్టు ఎదుట హాజరై తమ అభ్యంతరములు తెలుపవలసినదిగా యావన్మందికి తెలియజేయడమయినది.

//By Order//
P.SHOWKATHALI
Piler,
Annamaiah Dt. AP. Cell: 9441451350.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 164/ 2022
O.S.No. 14 of 2022

శ్రీమతి నిరిష కలకడ మరియు ఇంకొకరు. ...పిటిషనర్స్/వాదులు
శ్రీకలకడ నాగిరెడ్డి మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

3&4 రెస్పాండెంట్స్/ 3&4 ప్రతివాదులకు నోటీసులు & దావా సమన్లు

3. కలకడ ఇంద్రసేనా రెడ్డి, S/o. K.వెంకట్రమణరెడ్డి. @ కె.వి.రెడ్డి, నివాసం : బకివాని రెడ్డివారిపల్లి, ఏఎమ్‌విపల్లి, కలకడ మండలం, అన్నమయ్య జిల్లా.
4. కలకడ శివశంకర్‌రెడ్డి, S/o. K.వెంకట్రమణరెడ్డి. @ కె.వి.రెడ్డి, నివాసం : బకివాని రెడ్డివారిపల్లి, ఏఎమ్‌విపల్లి, కలకడ మండలం, అన్నమయ్య జిల్లా.

పై పిటిషనర్స్ మరియు వాదులు దాఖలు చేసిన పై దావా & పిటిషనులో మీ హాజరు నిమిత్తమై పై తెలిపిన I.A.No.164/2022 & O.S.No.14 of 2022ను తేది: 20.01.2023న వాయిదా వేసిఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 20.01.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియచేయడమైనది.

//By Order of Court//
కె.సుధాకర రెడ్డి, పి.వి.రమణారెడ్డి,
న్యాయవాదులు, పీలేరు.

ప్రజల చెంతకే ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం వత్తలూరు గ్రామ సచివాలయపరిధిలో ఈడిగపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డితో కలసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పులి సునీల్ కుమార్, మండలకన్వీనర్ ముస్తాకు, జడ్పిటిసి రామనాథం, విజయకుమార్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శంకర్ రెడ్డి, బికెమని, నళినికుమార్ రెడ్డి, యశ్ పాల్ రెడ్డి, నాగేశ్వరనాయక్, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, గంగాధర్, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నవరత్నాలు సంక్షేమ పథకాలతో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధిచేకూరుతోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కందుకూరు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గిరిధర్ రెడ్డి, ఎంపిపి మహమ్మద్, జెడ్పిటిసి శివన్న, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** నియోజక వర్గంలో మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు .శుక్రవారం ఏపిఎస్‌పిడిసిఎల్ ఇఇ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి నియోజకవర్గంలో జరుగుతున్న, చేపడుతున్న విద్యుత్ అభివృద్ధి పనులుపై చర్చించారు. గాలివీడు మండలంలోని చీమల చెరువుపల్లె, అరవీడు, గొల్లపల్లె, గుండ్లచెరువు, సంబేపల్లె మండ లంలో రౌతుకుంట, నారాయణరెడ్డిపల్లె, లక్కిరెడ్డిపల్లె మండలంలో దప్పేపల్లె, కుమ్మరపల్లె, రాయచోటి టౌన్1, రాయచోటి రూరల్ మండలంలో యండపల్లె, గునికుంట్ల రింగ్ రోడ్ లలో నూతన సబ్ స్టేషన్ల ఏర్పాట్లుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. గంగ నపల్లి, అప్ప కొండయ్య గారి పల్లి చింతకుంటపలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగప్రసన్నలక్ష్మి ఎంపిడిఒ , వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపిపి సమరసింహారెడ్డి , గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపిటిసి సభ్యులు శంకర్ నాయుడు, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచులు, వైసిపి నాయకులు విశ్వనాథరెడ్డి, మధుసూదన్ రెడ్డి, గంగిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మనోహర్ రెడ్డి, చంద్రసేనారెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్రబాబు, శ్రీనివాసులు, రామచంద్ర, చంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, సుబ్బరాయుడు, బసయ్య, మల్లికార్జున్, లక్ష్మీరెడ్డి, రవి, పురుషోత్తం, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కిషోర్, ట్రాన్స్ కో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పాల్గొన్నారు.



అప్పకొండయ్యగారిపల్లెలో గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం : టిడిపి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దామని మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి మునిరత్నం, మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు సుధాకర్ రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు చినబాబు, మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ అన్నారు. శుక్రవారం నిమ్మనపల్లిలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు కోసం నారాలోకేష్ 27వ తేదీన కుప్పం నుండి రాష్ట్రవ్యాప్తంగా 4000 కిలో మీటర్ల దూరాన్ని 400 రోజుల పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయ్, శంకర, చంద్రాయుడు, గోపి, చంద్ర, చంద్రాయుడు, భూపతి పాల్గొన్నారు. **నందలూరు :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగలం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ,మండల క్లస్టర్ ఇంచార్జి పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు అన్నారు. **గుర్రంకొండ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుండి ప్రారంభించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నాయని జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ,నౌషాద్ అహ్మద్, మేకల చలపతి ఎల్లుట్ల మురళి, చలమారెడ్డి, సుధాకర, తారక, అయ్యప్ప ,సుబ్బరాజు, ప్రకాష్, నాగరాజ్ పాల్గొన్నారు. **కలికిరి :** యువగళం కార్య క్రమాన్ని విజ యవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ తెలిపారు. లోకేష్ పాదయాత్రకు మండలంలోని టిడిపినాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. చంద్రబాబును మరల ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలుఅండగా నిలవాలని కోరారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం నిషేదం

ప్రజాశక్తి-ములకలచెరువు

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించరాదని, మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ డివై.స్వామి తెలిపారు. శుక్రవారం ఎస్ఐ సిబ్బందితో కలిసి బహిరంగ ప్రదేశాలలో షెడ్లు, చెట్లు దగ్గర ఉన్న వ్యర్థ పదార్థాలను గుర్తించి పూర్తిగా కాల్చి వేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. **పెద్దమండ్యం :** ఎస్పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు పెద్దమండ్యం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలాల్లో మద్యం సేవించి, అల్లర్లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కి పంపిస్తామని తెలిపారు. డిసెంబర్ 31, నూతన సంవత్సరం జనవరి 1 న మందు బాబులపైన ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.

ఎన్‌జిఒ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజంపేట

స్థానిక సిటీ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో రాజంపేట తాలూకా ఎన్జీవో అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి గా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఎన్జీవో అధ్యక్షుడు ఎస్‌వి.రమణతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి వరదయ్య, ఉపాధ్యక్షులు, హరిబాబు శ్రీనివాసరాజు ,శంకర్ ,అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ రామన్జులు, జాయింట్ సెక్రెటరీ వెంకటేష్, మహేష్ మోడీ, పాల్గొన్నారు

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- రాజంపేట

ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ ఆవరణంలో జరిగిన క్రికెట్ టోర్నమెంటులో 4 టీములు పాల్గొన్నాయి. మొదట లగాన్ , ఫోటోగ్రఫీ11 టీమ్ ఆడగా ఫోటోగ్రఫీ11 ఫైనల్ కు చేరింది. తరువాత మ్యాచ్‌లో కెపిలైన్‌టీమ్ వరుణ్ టీంలు ఆడగా వరుణ్ టీమ్ ఫైనల్ కు చేరుకుంది. ఫైనల్లో మ్యాచ్ ఫోటోగ్రఫీ11 వరుణ్ టీములు మధ్య జరిగింది. ఫోటోగ్రఫీ11 టీమ్ 91 పరుగులతో విజయం సాధించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘ రాష్ట్ర అసోసియేషన్ జాయింట్‌సెక్రటరీ క్రిష్ణారెడ్డి, దస్తగిరి, అన్నమయ్య అసోసి యేషన్ అధ్యక్షుడు, బాబూరావు, సెక్రటరీ మందా సుబ్బరాయుడు, పాల్గొన్నారు. మొదటి బహుమతి 5 వేల రూపాయలు, రెండవ బహుమతి 3వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమం లో రాజంపేట డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తప్పవని నూతన ఎస్ఐ రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన పట్టణంలో మద్యం దుకాణం పరిసర ప్రాంతాలలో తనిఖీలు చేసి, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకమీదట బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువకులు రాత్రి 10 గంటల పైన రోడ్లపై గుంపులు గుంపులుగా తిరగడం నిషేధం అన్నారు. చట్టాలను ఎవరు అతిక్రమించి ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. యువకులు నూతనసంవత్సర వేడుకల్లో ఇళ్లల్లోనే జరుపుకోవాలన్నారు.

వేలం పాటలో రూ.1.41లక్షల ఆదాయం

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని ఎస్ఇబి పోలీస్ స్టేషన్లో శుక్రవారం నిర్వహించిన వాహనాల వేలంపాటలు ప్రభుత్వానికి రూ.1,41,128లు ఆదాయం వచ్చినట్లు సిఐ మల్లికా తెలిపారు. అక్రమంగా మద్యం తరలించి పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కొనుగోలుదారులు రూ.1000 చెల్లించి వేలంపాటలు పాల్గొన్నారు. ఇందులో 15 ద్విచక్ర వాహనాలు విక్రయించగా రూ.1,41,128 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అక్రమంగా మద్యం తరలించడం, మద్యం విక్రయించడం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బయ్యప్పగారిపల్లెలో సివిల్ రైట్స్ డే

ప్రజాశక్తి - బి.కొత్తకోట

కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు శుక్రవారం తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండలం, బయ్యప్పగారిపల్లె పంచాయతీ గుట్టమీద సివిల్ రైట్స్ డేని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ హరి కుమార్, సర్పంచ్ రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పౌరహక్కులను వినియోగించుకొనే స్వేచ్ఛను రాజ్యాంగం ప్రజలకు కల్పించిందని తెలిపారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు హాజరయ్యారు.

కన్వీనర్ల నియామకం


ప్రజాశక్తి - బి.కొత్తకోట

నగరపంచాయతీ పరిధిలోని వార్డు సచివాలయాలకు శుక్రవారం వైసిపి కన్వీనర్లను నియమించింది. ఇందులో బిసి కాలనీ సచివాలయానికి ఎన్.సంతోష్ కుమార్, ఎస్ఎస్.ఫయాజ్, ఎస్.షామీదా అదేవిధంగా నందిశెట్టి వీధి సచివాలయానికి ఎం.రాజేంద్ర, పి.రమేష్ రెడ్డి, ఎస్.జాహీదాలను నియమించారు. పాశంవీధి సచివాలయానికి కే.వర ప్రసాద్, జి.వి. రామకృష్ణ, కే.హేమలతలను, సింహంవీధి సచివాలయానికి కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, సిఆర్.చిన్నికృష్ణ, ఎం.స్వాతి, తాకటంవారిపలి ్లసచివాలయానికి ఎం.హరికృష్ణ, జి.చాంద్ బాషా, పి.అంజ మ్మలను నియ మించారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. తమను కన్వీనర్లుగా నియమించినందుకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండఖలీల్‌అహ్మద్, వైసిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యకు పేదరికం అడ్డు కారాదు : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పిల్లలకు మనమిచ్చే నిజమైన ఆస్తి విద్యే అని, విద్యతోనే పేదరికాన్ని పారదోలగలమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్త మంచూరు, గండబోయనపల్లి, చింతపర్తి, వాల్మీకిపురం పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఏపీఆర్ మైనార్టీ గురుకుల పాఠశాల, జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న 325 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రపంచంలో పోటీపడాలని, అందుకు అవసరమైన వనరులన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారన్నారు. ఈ పోటీ ప్రపంచంలో మన విద్యార్థులకు మంచి మంచి ఉద్యోగాలు లభించాలంటే తప్పనిసరిగా ఇంగ్లీష్ విద్య అవసరమని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వం ఇంగ్లీష్ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఆర్థిక సమస్యలతో పేద పిల్లలు చదువులకు దూరం కాకూడదనే సంకల్పంతో దేశంలో ఎక్కడాలేని విధంగా అమ్మఒడి పథకం ప్రవేశపెట్టి ప్రతి పేద విద్యార్థికి అండగా నిలిచారన్నారు. పీలేరు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలు తనను అభిమానించే విధంగా ఎవరిని అభిమానించరని, తననే ఆదరిస్తు న్నారన్నారు. తనను అమితంగా విశ్వసిస్తున్న మైనార్టీల అభ్యున్నతికి, మసీ దులు, మైనార్టీలకు చెందిన ఇతర ధార్మిక సంస్థల అభివృద్ధికి అంకి తభావంతో సేవలందిస్తామన్నారు. అనంతరం నాయక్‌వీధిలోని పీర్లచావిడి మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, ఎంఇఒ వెంకటరత్నం, సింగల్ విండో అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, పాఠశాల హెచ్ఎంలు సుబ్బారెడ్డి, శ్రీనివాస్, అరుణ, శ్రీదేవి, గుణశేఖర్, ఏ.ఆర్ మంజుల, వైస్ ఎంపిపిలు వెంకట్రమణ, కిరణ్ కుమార్, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల ఆనందరెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీమ్, లక్ష్మినారాయణ రెడ్డి, శ్రీనాథరెడ్డి, ఫారుఖ్, చెంగల్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, చికెన్‌మస్తాన్, సైపుల్లా, సాధిక్, షాహెద్ పాల్గొన్నారు.



విద్యార్థికి ట్యాబ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల



రాచపల్లి టిడిపి నాయకులను పరామర్శిస్తున్న ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి

కార్యకర్తలకు అండగా ఉంటాం

రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

కష్టాలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటామని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాచపల్లి పంచాయతీలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలను ఆయన పరామర్శించారు. పంచాయతీలోని గంగనేరు, వడ్డేపల్లె, కొలివాండ్లపల్లె, మంగలపల్లె నాలుగు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు నీరజ, కుంచెపు భాగ్యమ్మ, హనుమంతు, వలి, గండికోట బాస్, ఇమామ్‌ఖాసీం, వరాలు, శంకరయ్య, మల్లేష్‌లు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటింటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మదన్‌మోహన్, రామ్మోహన్, గంగిరెడ్డి, చాన్‌భాష, రవీంద్ర రెడ్డి, నాగేంద్ర రెడ్డి, దేవేంద్ర, సుధాకర్ , భాస్కర్ నాయుడు, శివరామి రెడ్డి, వెంకటరామిరెడ్డి, రమణ, చిన్న కుంచెపు విరనాగయ్య , కిరణ్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నాగభూషన్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, స్వామి మాస్, వెంకటేశ్వర , నాగశివ, రాము, నాగ మునేశ్వర, సుదర్శన్, ఖాసీం పిరా, అజ్మీర్, చోటె, అంగడే బాస్ , మహమ్మద్ పాల్గొన్నారు.

ఫ్రైడేను డ్రైడేగా పాటించాలి

ప్రజాశక్తి-రామాపురం

ప్రతి ఫ్రైడేను డ్రైడేగా తప్పనిసరిగా పాటించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీజనల్ వ్యాధులుపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో చర్చించారు. ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని గ్రామాల్లో నీటి నిలువ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ వేడినీటిని కాచుకొని తాగాలన్నారు. గ్రామంలో రక్షిత నీటి పథకం ట్యాంకర్‌ను ఆయన పరిశీలించారు. నీటి తొట్టెలలో ఎక్కువ రోజులు నిల్వ ఉన్న నీటిని పారవేసి శుభ్రపరచుకోవాలని సూచించారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచడం వల్ల మలేరియా, డెంగీ, చికన్‌గున్యా లాంటి జ్వరాలు ప్రబలుతాయని అన్నారు. గ్రామంలో బ్లీచింగ్, సున్నము చలించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి విమలకుమారి, మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్, సూపర్వైజర్లు రాఘవ, ఎల్‌టి ప్రభాకర్ ఎఎన్ఎం, నాగవేణి, ఆశ రాములమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆధార్ సేవలు

ప్రజాశక్తి - పుల్లంపేట

పుల్లంపేట సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ పి.నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆధార్ సేవలు వినియోగించడం జరిగింది. ఈ కేంద్రంలో 36 మంది విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ వివరాలను నమోదు చేశారు. ఆధార్ కేంద్రాలను స్కూల్లోనే ఏర్పాటు చేసి విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేట్ చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

ఆర్థిక వ్యవహారాలే రమేష్ హత్యకు కారణం : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మదనపల్లి మండలంలో ఈ నెల 27 న సంచలనం కలిగించిన రమేష్ అనే వ్యక్తి హత్య కేసును మదనపల్లి పోలీసులు ఛేదించారు. శుక్రవారం ఎస్‌పి హర్షవర్ధన్ రాజు వివరాలు వెల్లడించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలలో విభేదాలు వల్లనే శ్రీనివాసులు, గణేష్, ధనుంజయ, మహమ్మద్ ఈ హత్యకు ఒడిగట్టినట్లు తెలిపారు. నింది తులను 29వ తేదీన నిమ్మనపల్లి మండలం రచవేటివారిపల్లిక్రాస్‌లో అలాగే మరో ముగ్గురు నింది తులను పరేశువారిపల్లి బస్టాప్‌వద్ద అదుపులోకి తీసుకున్నారని అన్నారు. మృతుడు గతంలో శ్రీనివాసులు అనే నిందితుడి తమ్ముడిని చంపి నందుకు ప్రతీకారం పెంచుకొని పదకం ప్రకారం రమేష్‌ను హత్య చేస్తే రూ.3లక్షలు ఇస్తామని ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. రూ.60వేలు అడ్వాన్స్ తీసుకొని మిగతా డబ్బులు హత్య చేసిన తర్వాత ఇచ్చే విధంగా నిర్ణ యానికి వచ్చారని తెలిపారు. ఒప్పందం ప్రకారం నిందితులు మదన పల్లి-బెంగళూరు జాతీయ రహదారిలో ఉన్న మామిడితోటలో అర్ధరాత్రి సమ యంలో రమేష్ అనే వ్యక్తికి కొడవలితో నరికి మెడను కోసి శ్రీనివాసులు సూచనల మేరకు బాలేవారిపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో ఎవరూ గుర్తు పట్ట కుండా తలను కాల్చి పగలగొట్టి పొదల్లో పడేసినట్లు చెప్పారు. ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మదనపల్లి రూరల్ సిఐ ఎ.సత్యనారాయణ, టూ టౌన్ సిఐ మురళి, రూరల్ ఎస్ఐ ఆంజనేయులు, ములకలచెరువు ఎస్ఐ సాదిక్‌అలీ, సిఐలు చంద్రశేఖర్, సుధాకర్, చంద్రమోహన్, రామ్మోహన్ సిబ్బందిని ఎస్‌పి అభి నందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి డాక్టర్ రాజ్ కమల్ పాల్గొన్నారు.

పాలెగాళ్లకోట ఆక్రమణపై కేసు నమోదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల పరిధి రెడ్డివారిపల్లి పంచాయతీ లోని పాలెగాళ్ల కోటను ఆక్రమించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రెడ్డివారిపల్లి పంచాయతీ అయ్యవారిపల్లికి చెందిన ఎం.లక్ష్మీ వెంకటరెడ్డి, దిన్నిమీదజంగంపల్లికి చెందిన జి.హరిబాబు సర్వేనెంబర్ 1197లోని 3.61ఎకరాలలో ఉన్న పాలెగాళ్ల కోటను అనుమతులు లేకుండా ధ్వంసం చేసి ఆక్రమించారన్నారు. దీనిపై రెడ్డివారిపల్లి విఆర్ఒ నాగరాజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోటను చదువును చేసి ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భూ తగాదాలో ఘర్షణ

ఆరుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి-రామాపురం

భూ తగాదాలో ఘర్షణకు పాల్పడ్డ ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ గాజులపేటకు చెందిన షేక్ మునీర్ భాష అదే గ్రామానికి చెందిన రజాక్ ప్యారీ, మౌలాలి, ఖాదరవల్లి, ఖలీల్, టోపీభాషలు భూతగాదతో ఈనెల 19న ఇరువురు ఘర్షణ పడ్డారని తెలిపారు. ఈ ఘర్షణలో షేక్ మునీర్ భాషకు గాయాలు కాగా చికిత్స కోసం ఈనెల 29న కడప రిమ్స్ లో చేరారని, ఔట్ పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం రామాపురం పోలీసులకు బదిలీ చేసినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.